క్లుప్తంగా

వాసాపురంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

రుద్రవరం: మండలంలోని కొండామాయపల్లె పంచాయతీ వెలగలపల్లె పొలిమెరలో వెలసిన లక్ష్మీగోదా సమేత వాసాపురం వేంకటేశ్వ స్వామి, మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. వేదపండితులు ఉదయం నుంచి వివిధ రకాల పూజలు, హోమం, పూర్ణాహుతి, ఉత్సవమూ ర్తులకు గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు నేడు కౌన్సెలింగ్

ఆళ్లగడ్డ: 2024–25 విద్యాసంవత్సరానికి సం బంధించి బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశా లలో 5వ తరగతి ప్రవేశానికి సంబంధించి మిగిలిన సీట్లకు ఈ నెల 28, 29వ తేదీల్లో చివరి కౌన్సెలింగ్ నిర్వహిస్తారని గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య సోమవారం తెలిపారు. ఈ నెల 28న చిన్నటే కూరులో బాలురకు, 29న దిన్నెదేవరపాడులో బాలికలకు కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఎస్సీ 22, ఎస్టీ 25, బీసీ 45, ఓసీ 44 మార్కులపైగా సాధించిన వారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

రాజకీయ పార్టీ నాయకులకు నోటీసులు

శిరివెళ్ల: జూన్ 4న జరగనున్న కౌంటింగ్ దృష్ట్యా మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయ కులకు నోటీసులు అందజేయాలని ఎస్ఐ సురేష్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో గ్రామ సచివాలయాల మహిళా పోలీస్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్‌కు నాయ కులు, రౌడీ షీటర్లు, కార్యకర్తలు వెళ్లకుండా ముందస్తుగా నోటీసులు అందజేసి వారి సంత కాలను తీసుకోవాలని సూచించారు. ఆ రోజు వారు తమ గ్రామంలోనే ఉండేలా చూడాలని చెప్పారు. 144 సెక్షన్ ఉన్నందున గుంపులు గుంపులుగా ఉండకుండా చర్యలు చేపట్టా లన్నారు. ఫలితాల అనంతరం విజయోత్స వాలు జరపరాదని, బాణా సంచా కాల్చరాద న్నారు. గ్రామాల సమాచారాలను ఎప్పటి కప్పుడు తమకు అందచేయాలని, నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు.

గుడిసె దగ్ధం



కాలిపోతున్న పూరి గుడిసె

రుద్రవరం: మండలంలోని హరినగరం గ్రామానికి చెందిన సవరం నాగరాజు పూరి గు డిసె అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైంది. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో బాధిత కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. బాధి తుడు తెలిపిన వివరాల మేరకు.. మధ్యాహ్న సమయంలో కుటుంబ సభ్యులంతా ఇంట్లో నిద్రిస్తుండగా గుడిసె పైన మంటలు చెలరే గాయి. ఇరుగు పొరుగు వారు గమనించి కేకలు వేయగా కుటుంబ సభ్యులంతా బయటకు పరుగులు తీశారు. మంటలు ఆర్పేలోపు పూర్తిగా కాలిపోయింది. దీంతో ఇంట్లోని వస్తువులు, ధాన్యం, సామగ్రి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న వీఆర్ఓ ఓబులేసు, సర్పంచ్ కమలమ్మ, వైఎ స్సార్‌సీపీ నాయకుడు నాగముణి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ప్లైఉడ్ షాప్ దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైన ప్లై ఉడ్ దుకాణం

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని చాంద్ బాడ వీధిలో సోమవారం వేకువజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్లై ఉడ్ షాప్ దగ్ధమైంది. యజమాని మాబాషా తెలిపిన వివరాల మేర కు.. సోమవారం షాప్‌లో విద్యుత్ తీగల నుం చి షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నిం చినా ఫలితం లేకపోవడంతో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించటంతో ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో దుకాణంలోని సామగ్రి కాలి బూడిదైంది. వీటి విలువ దాదాపు రూ.6 లక్షల మేర ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈమంటలు పక్కనే ఉన్న దుకాణా లకు వ్యాపిచటంతో అక్కడా స్వల్పంగా వస్తు వులు కాలిపోయాయి. మాబాషా ఫిర్యాదు మేరకు ఫైర్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉద్యాన రైతుకు ఉదార సాయం

- ఐదేళ్లలో జిల్లా వ్యాప్తంగా 12,964 మంది రైతులకు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ
- ఏటా దెబ్బతీస్తున్న వడగళ్లు, అకాల వర్షాలు, పెనుగాలులు
- పంట నష్టానికి సీజన్ ముగిసేలోపు పెట్టుబడి రాయితీ అందజేసిన ప్రభుత్వం



మహానంది వద్ద గాలివానకు నేలవాలిన అరటి తోట

ఉద్యాన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల ఇలా..

సంవత్సరం	దెబ్బతిన్న విస్తీర్ణం (హెక్టార్లలో)	బాధిత రైతులు	పరిహారం (రూపాయల్లో)
2019	1,455.71	2,496	2.2 కోట్లు
2020	2,587.41	4,440	7.17 కోట్లు
2021	1,410.46	2,854	2.21 కోట్లు
2022	640.5	1,139	75.52 లక్షలు
2023	1,462.59	2,035	2.82 కోట్లు
మొత్తం	7,556.68	12,964	15.19 కోట్లు

నంద్యాల(సెంట్రల్): పండ్లతోటల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలిచింది. కరవును అధిగమించాలంటే ఉద్యాన రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ రంగానికి పెద్దపీట వేశారు. ఎంఐడీహెచ్, ఆర్‌కేవీవై కింద ఏటా వివిధ పథకాల అమలుతో పాటు చీనీ, దానిమ్మ, అరటి, టమాట, ద్రాక్ష లాంటి పంటలకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని వర్తిం పజేసి పెద్ద ఎత్తున పరిహారం అందజేశారు. వీటితో పాటు ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బ తిన్న పండ్లతోటల రైతులకు పెట్టుబడి సాయం (ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తూ అండగా నిలిచారు. అది కూడా గత ప్రభుత్వంలా చిన్నచూపు చూడ కుండా ఏ సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు అదే సీజన్‌లోనే పరిహారం ఇచ్చి ఆదుకోవడం గమనా ర్హం.

రూ.15.19 కోట్ల ఇన్‌పుట్..

ఏటా ఏప్రిల్, మే నెలల్లో సంభవించే పెను గాలులు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న అరటి, బొ ప్పాయి, జామ, సపోటా, మామిడి, టమాట తది తర అన్ని రకాల ఉద్యాన పంటలను క్షేత్రస్థాయిలో నష్టం అంచనా వేసి ఈ–క్రాప్ ఆధారంగా అత్యంత పారదర్శకంగా పరిహారం ఇచ్చారు. గత ఐదేళ్లలో 7556.68 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలకు 12,964 మంది ఉద్యాన రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రూ.15.19 కోట్ల వరకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) పరిహారాన్ని నేరుగా జమ చేయడంతో రైతులు నష్టాలను అధిగమించారు. గతంలో ఈ ఏడాది దెబ్బతింటే వచ్చే ఏడాదికి కాని పరిహారం అందని పరిస్థితి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



వాట్సాప్ ద్వారా అపరిచితులు పంపిన మేసేజ్

ఉయ్యాలవాడ : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామాంజనేయులు రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సాంకేతిక పెరిగేకొద్ది మోసాలు అధికమయ్యాయ న్నారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాన్ని ఎం చుకున్నారన్నారు. వాట్సాప్ ద్వారా యాప్ లింక్‌లు పంపిస్తూ డౌన్‌లోడ్ చేసుకుంటే డబ్బులు వస్తాయని పేర్కొంటున్నారన్నారు. ఈ యాప్‌ల్లో డీపీలు అంద మైన అమ్మాయిల ఫొటోలతో పంపుతున్నారు. అప్రమత్తంగా ఉండకపోతే ఫోన్లు హ్యాక్‌కు గురి కావడం, బ్యాంకుల్లో డబ్బులు ఇతరులకు బదిలీ కావడం జరుగుతుందన్నారు. ఎలాంటి యాప్‌లపైనా ప్లేస్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవాలని, దీంతో సురక్షి తంగా ఉండవచ్చునని ఎస్ఐ స్పష్టం చేశారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

నంద్యాల టౌన్: గర్భాశయ క్యాన్సర్ గురించి ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలేశ్వరి తెలిపారు. సోమవారం స్థానిక సర్వజన ఆసుపత్రిలోని మాతాశిశు సంరక్షణ కేం ద్రంలో విజయ డయాగ్నోస్టిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భాశయ క్యాన్సర్ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు గర్భాశయ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేలా వైద్యులు, నర్సింగ్ సిబ్బం ది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని లేనిపక్షంలో బాలిం తలు ఇన్ఫెక్షన్లకు గురై తదనంతరం క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ పద్మజ మాట్లాడుతూ వైద్యుల సలహాలు సూచనల మేరకు తగిన జాగ్రత్తలు పాటిస్తే గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ఆర్ఎంఓ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు మంజూరు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): మధ్యాహ్న భోజన కార్మికు లకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐ టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం డీఈఓ సుధాకర్‌రెడ్డికి పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, సహాయ కార్యదర్శి బాలవెంకట్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గ్రేసమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే వేతనాలతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.20 పెం చాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా సౌకర్యం, మెటర్నటీ సెలవులు తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో శేషమ్మ, శ్యామల పాల్గొన్నారు.

శివకుమార్‌కు వైద్యరత్న అవార్డు

నంద్యాల(వ్యవసాయం): పట్టణానికి చెందిన సీని యర్ ఆయుర్వేద వైద్యుడు దండె శివకుమార్‌కు వైద్యరత్న అవార్డు లభించింది. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని సుమన్ ఆర్ట్స్ థియేటర్ వారి 20వ వార్షికోత్సవ సందర్భంగా తనకు అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారన్నారు. ప్రొఫెసర్ కోదండరాం, నిమ్స్ డైరెక్టర్ రాజారెడ్డి, గిడుగు రుద్రరాజు అవార్డు అందజేశారని చెప్పారు.



స్టాక్ పాయింట్‌కు చేరుకున్న పుస్తకాలు

పాఠ్యపుస్తకాలు మంజూరు

శిరివెళ్ల: 2024- 25 విద్యా సంవత్సరానికి గాను మండలానికి మొదటి విడతగా 6వేల పాఠ్య పుస్త కాలు మంజూరయ్యాయని ఎంఈఓ నాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. 1, 2, తరగతుల పాఠ్య పుస్తకాలు అందాయన్నారు. అలాగే 6 -10 వ తరగతి వరకు 30,774 నోట్ పుస్తకాలు కూడా వచ్చాయని చెప్పారు. విద్యా కానుకలు పూర్తిగా మంజూరైన తర్వాత పాఠశాలలు తెరిచే లోపు పాఠ శాలలకు పంపుతామని తెలిపారు.

పాఠ్య పుస్తకాలు మంజూరు



ఉయ్యాలవాడ మోడల్‌స్కూల్‌లో పాఠ్యపుస్తకా లను భద్రపరుస్తున్న సీఆర్‌పీలు

ఉయ్యాలవాడ : మండలంలోని ప్రభుత్వ పాఠశాల లకు 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా 2,088 పాఠ్య పుస్తకాలు మంజూ రయ్యాయని ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 1,2 తరగతు లకు సంబంధించి ఇంగ్లిష్, తెలుగుమీడియం పాఠ్య పుస్తకాలు అన్ని రకాలు పూర్తి స్థాయిలో వచ్చా యన్నారు. 6వ తరగతికి గాను ఇంగ్లిష్, తెలుగు మీడియంకు సంబంధించి తెలుగు, గణితం మాత్రమే వచ్చాయన్నారు. మిగతా తరగతులకు పాఠ్య పుస్తకాలు రావలసి వుందన్నారు. మండలా నికి 22 వేల పాఠ్య పుస్తకాలు అవసరంకాగా జూన్ 12వ తేదీ పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో వస్తాయని చెప్పారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



దీబగుంట్ల వాసులతో మాట్లాడుతున్న సీఐ శివకుమార్‌రెడ్డి

గోస్పాడు: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని నంద్యాల రూరల్ సీఐ శివకు మార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని దీబగుంట్ల గ్రామంలో పోలీసు కవాతు నిర్వ హించి, ప్రజలకు నిబంధనలపై అవగాహన కలి ్పంచారు. ఆయన మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని, ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు, సంబరాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ గురించి, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరూ అనవసరంగా ఆ ప్రాంతాల్లోకి వెళ్లరాదని చెప్పారు. ఎస్ఐలు నాగార్జున రెడ్డి, మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



దొర్నిపాడులో కేంద్ర బలగాలు, పోలీసులతో కలిసి కవాతులో పాల్గొన్న జిల్లా ఎస్పీ

దొర్నిపాడు: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చ రించారు. సోమవారం దొర్నిపాడులో కేంద్ర సాయుధ బలగాలు, సబ్‌డివిజన్ పోలీస్ అధి కారులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు కవాతు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అందరూ వివాదా లకు దూరంగా ఉండాలన్నారు. గెలుపు ఓటములు సహజమని వాటిని మనస్సులో పెట్టుకొని అల్లర్లు సృష్టిస్తే సహించబోమని స్పష్టం చేశారు. విజయో త్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదని తెలిపారు. బాణాసంచా పేల్చరాదని రౌడీషీ టర్లు, నేర చరిత్ర కల్గిన వారిపై ప్రత్యే నిఘా ఉంచా మన్నారు. ఏఎస్పీ ప్రవీణ్‌కుమార్, సీఐలు హను మంత్‌నాయక్, చంద్రబాబు ఎస్ఐలు సురేష్, నర సింహులు, రామంజనేయరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పశువులకు గొంతువాపు టీకాలు వేయించండి

ఉయ్యాలవాడ : పశు పోషకులు పశువులకు గొంతు వాపు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి నాగ శైలజ సోమవారం తెలిపారు. మండలంలో ఇం జేడు, అల్లూరు, ఉయ్యాలవాడ, హరివరం పశు వైద్యశాలల పరిధిలో ఆవులు, ఎద్దులు 1716, గేదెలు, దూడలు 7,924 ఉండగా ఇప్పటి వరకు 35 శాతం పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న తొలకరి వర్షా లకు కొత్త గడ్డి మొలకలు వస్తున్నాయని, వాటిని తిన్న పశువులకు వెంటనే గొంతు వాపు వ్యాధి సోకే ప్రమాదముందన్నారు. వ్యాధి సోకిన పశువులకు నోటిలో నురగలు వస్తూ కొన్ని గంటల్లోనే మృతి చెందే ప్రమాదం ఉందని, పశువులు మృత్యువాత పడకుండా ఉండేందుకు నివారణ టీకాలు వేయిం చాలని కోరారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట ప్రణాళిక



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల: వచ్చేనెల 4వ తేదీన చేపట్టనున్న సార్వ త్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళి కతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు కేంద్ర ప్రధాన ఎన్ని కల అధికారి రాజీవ్ కుమార్‌కు తెలిపారు. ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి సోమవారం కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సందుతో కలిసి కేం ద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కౌంటింగ్ ప్రక్రి యపై దిశా నిర్దేశం చేశారు. రాజీవ్ కుమార్ మాట్లా డుతూ జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, పటిష్ఠమైన ప్రణాళికతో నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించిన అధికారులను అభినం దించారు. అదే స్ఫూర్తితో కౌంటింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. కౌంటింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని, ఈవీఎంలను భద్ర పరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను రిటర్నింగ్ అధికారులు రోజూ సందర్శించాలని ఆదేశించారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం



పంప్ హౌస్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ నిరంజన్ రెడ్డి

నంద్యాల(సిటీ): పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మున్సి పల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను ఆక స్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ముందుగా ఉదయం రైతు నగర్, పొన్నాపురం ప్రాంతాల్లో నీటి సమస్యలు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడ జరుగుతున్న శాని టేషన్, పూడిక తీత పనులను పరిశీలించారు. అనం తరం శ్రీనివాస నగర్ పంప్ హౌస్ వద్ద సిబ్బందికి సంబంధించిన మస్టర్‌ను పరిశీలించి, సమయ పాలన పాటించాలని చెప్పారు. సాయంత్రం 36, 20వ వార్డుల్లో పర్యటించి సిబ్బందికి పలు సూచ నలు చేశారు.

మధ్యాహ్న భోజన నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈఓ శోభావివేకవతి

ఆళ్లగడ్డ: 2024–2025 విద్యా సంవత్సరానికి సంబం ధించి ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన నిర్వహణపై స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ శోభావివేకవతి వంట మహిళ లకు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లా డుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని సూచించారు. నాణ్యతగా వంట లను వండాలని, ముఖ్యంగా వంటపాత్రలను ప్రతి రోజూ శుభ్రం చేసుకోవాలని చెప్పారు.ఏవైనా సమ స్యలుంటే వెంటనే ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు తెలియజేయాలన్నారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలి



నంద్యాల వన్‌టౌన్ ఏరియాలో పోలీసులతో కలిసి కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ

బొమ్మలసత్రం: ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజా వుగా సాగేందుకు పోలీసులు చేపట్టిన చర్యలకు ప్రజలు సహకరించాలని డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. నంద్యాల పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్టే షన పరిధిలో సోమవారం పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎటువంటి ఉత్సవాలు, ర్యాలీలు చేపట్టకూడద న్నారు. కౌంటింగ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందనే విషయాన్ని ప్రజలు గుర్తించా లన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు ఆత్మకూరు బస్టాండ్, గాంధీచౌక్, ములా న్‌పేట, సిటీబస్టాండ్ తదితర ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. సీఐలు చలపతి, దస్తగిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సరళమ్మ

పాణ్యం: మండల పరిధిలోని కొండజుటూరు గ్రామంలో సీఎస్ఐ చర్చి ప్రారంభోత్సవం సం దర్భంగా సోమవారం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలను పాణ్యం జెడ్పీ టీసీ సభ్యురాలు సద్దల సరళమ్మ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల రైతుల్లో ఉత్సాహం, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయ న్నారు. విజేతలకు రూ.60 వేలు, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అం దజేస్తారని తెలిపారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి వృషభాలతో వచ్చిన రైతులు ఉత్సాహం గా పోటీల్లో పాల్గొన్నారు. అలాగే ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. పోటీలను తిలకించేం దుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ సద్దల సుజిత్‌రెడ్డి, సీఎస్ఐ చర్చి నిర్వాహకులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

చెరువులో అక్రమంగా మట్టి తవ్వకం

రుద్రవరం: మండల కేంద్రం సమీపంలోనున్న రం గారెడ్డి చెరువులో కొందరు సోమవారం రాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. పదుల సం ఖ్యలో ట్రాక్టర్లు వినియోగించి జేసీబీతో తవ్వి మట్టిని తరలిస్తుండగా విషయం తెలుసుకున్న ఎస్ఐ నిరంజన్‌రెడ్డి పోలీసు సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. జేసీబీతో పాటు మట్టితో ఉన్న ఒక ట్రాక్టరు, మట్టిని అక్కడే వదిలేసిన మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పంటనష్టం జాబితా ప్రదర్శన



దొర్నిపాడు ఆర్‌బీకేలో జాబితాను ప్రదర్శిస్తున్న సిబ్బంది

దొర్నిపాడు: రబీ–2023కు సంబంధించిన పంట నష్టం జాబితాను సామాజిక తనిఖీ కోసం అన్ని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి సునీత సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగుచేసి నష్టపోయిన పంటలకు సంబంధించి ఇటీ వల రైతుల నుంచి పొలం, బ్యాంకు, ఆధార్ వివరా లను సేకరించి అప్‌లోడ్ చేసినట్లు చెప్పారు. ఏమైనా సందేహాలుంటే ఆయా ఆర్బీకేల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ



పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



మహానంది ఆలయ ప్రాంగణంలో భక్తజనసందడి

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వ రీదేవి సమేత మహానందీశ్వరస్వామి వార్లకు సోమవారం రాత్రి పల్లకీ సేవ వైభవంగా సాగింది. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండి తులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, అర్చకులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలం కరించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను అలం కార మండపంలో కొలువు చేసి విశేషంగా అలంక రించి గణపతి పూజ, పుణ్యాహవాచనం, అలంకార హారతులు, బలిహరణ పూజలు శాస్త్రోక్తంగా చేప ట్టారు. అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామి, అమ్మవారు విహరించారు.

భక్తులతో పోటెత్తిన మహానంది

పరమేశ్వరుడికి ప్రీతికరమైన సోమవారం కావడం తో మహానంది ఆలయం వేలాది మంది భక్తజనం తో పోటెత్తింది. వేకువజామున మహామంగళ హారతుల సమయం నుంచి రాత్రి వరకు భక్తుల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఆళ్లగడ్డ: పట్టణంలోని ఓ శిల్ప కళామందిరంలో పనిచేస్తూ విద్యుదాఘా తంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసు కుంది. ఎస్ఐ నగీన తెలి పిన వివరాలు...దొర్ని పాడు చెందిన విశ్వనా థం(40) శిల్ప కళామం దిరంలో పనిచేసేందుకు వెళ్లాడు. అక్కడ శిల్పా లను లోడ్ చేసే సమ యంలో విద్యుదాఘాతా నికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.